# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


తేది: 01.07.2021

# రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

తన ఆదాయాన్ని పెంచుకోవడానికి భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారం వేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నది. సామాన్య ప్రజలకు భారంగా మారే ఈ ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

రిజిస్ట్రేషన్ అనేది క్రయ, విక్రయాలు చేసేవారికి చట్ట బద్దత కల్పించడానికే తప్ప ఇది ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరు కాకూడదు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని వ్యవసాయ భూములు, నగరాలు, పట్టణాల్లోని ఇళ్ళు, ఇళ్ళస్థలాలకు కూడా 30 శాతం వరకు మార్కెట్ విలువను పెంచడంతోపాటు, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కూడా శ్లాబులవారిగా పెంచుకోవాలని ప్రయత్నిస్తున్నది. ధరణి వచ్చిన తర్వాత కుటుంబ సభ్యుల ఆస్థి మార్పిడి (విరాసత్) ఛార్జీలు పెంచింది. దీనికితోడు ఇప్పుడు వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌కు కూడా ఛార్జీలు పెంచి సామాన్య ప్రజల నుండి డబ్బులు దండుకోవాలని చూస్తున్నది. కొంతకాలం ఎల్ఆర్ఎస్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపార లావాదేవాలు ఆగిపోవడంతో ఆ రంగం కుదేలు అయింది. ఇప్పటికే ప్రజలు కరోనా వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.

తమ ఆదాయం పెంచుకోవడానికి దుబారా ఖర్చులు, అక్రమాలు, అవినీతిని అరికట్టడం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సమర్థవంతంగా వాడుకోవడం లాంటి అనేక మార్గాలున్నప్పటికీ వీటి జోలికి పోకుండా, తన ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి సామాన్యుడినే టార్గెట్ చేయడం అన్యాయం. ప్రస్తుత పరిస్థితుల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

(తమ్మినేని వీరభద్రం)
రాష్ట్ర కార్యదర్శి